01ATP01F_01ATP01F.qxd 01-05-2024 PM 11:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 02 మే 2024 పేజీలు : 04

- పల్లెలపై పాలకుల నిర్లక్ష్యం
- శాపంగా మారిన రహదారులు
- కలలుగా నిలిచిపోయిన డ్రైనేజీలు
- ప్రతి పల్లికి ఓ మేనిఫెస్టో సిద్ధం చేయండి మేధావులు

రహదారిని చూసి ఓటు అడగమని చెప్పండి

గుంతలమయమైన మైదుగోళం రహదారి

కంకర తేలిన గౌరిగానిపల్లి రహదారి

లేపాక్షి, మే 1 ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాలుగా పచ్చని పల్లెల్లో ఓటేయడానికి తప్ప అభివృద్ధికి అడుగులేయడానికి మాత్రం గుర్తుకు రావడంలేదు. ఎన్నికల సమయంలో ఖద్దరు బట్టల రాజకీయంతో ఓటర్లే మా దేవుళ్లు ప్రజలే మా కుటుంబ అని చెప్పే పాలకులు పల్లెలపై పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేయడం పట్ల మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లేపాక్షి మండలం 12 పంచాయతీల పరిధిలో దాదాపు 36 వేలకుపైగా ఓటర్లు వుంటే కనీసం పల్లెల్లో డ్రైనేజి వ్యవస్థలు ఏర్పాటు చేసి మురికివాడలు లేకుండా చూస్తామన్న హామీలు ప్రజలకు కలలుగానే మిగిలిపోతున్నాయి. అంతేకాకుండా మారుమూల గ్రామాలకు రహదారులు లేక ప్రయాణం నరకంగా వున్నప్పటికి పట్టించుకునే పాలకులు లేక ప్రజలకు శాపంగా మారాయి. ఇప్పటికి కూడా పల్లెల్లో కనీస వసతులు లేక ఉన్న వాటిలోనే జీవం పోసుకుని ముందుకు వెళుతున్న జీవితాలుఎన్నో ఖద్దరు బట్టల కాలర్ ఎగురుతుందిగాని పేద ప్రజల అవసరాలు మాత్రం శాశ్వతంగా మిగిలిపోయాయి. పల్లెల్లో ప్రస్తుతం అవగాహనవున్న మేధావులు మాత్రంన ప్రజల్లో చైతన్యం తీసుకరావడం కోసం ఓటు కోసం మీ ఇంటికి వచ్చే నాయకునిడి మీ ఊరి అభివృద్ధికి నీ మేనిఫెస్టో అందచేసి అభివృద్ధికి బాటలు వేయమని అడగాలని సూచిస్తున్నారు. ఎన్నో గ్రామాల్లో కనీసం సిమెంట్ రోడ్లు లేకుండా వుంటే మరికొన్ని గ్రామాల్లో రోడ్లు వున్న డ్రైనేజీలు లేకపోవడంతో మురికివాడలుగా మిగులుతున్నాయి. మరికొన్ని గ్రామాలకు కనీస రవాణా సౌకర్యం లేక విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తోంది. ఐదేళ్లకు ఒకసారి నీ ఇంటికి నేననే పాలకులను వదిలేసి అభివృద్ధి అనే ప్రశ్నతో అభ్యర్థులను హెచ్చరిస్తేనే భవిష్యత్తుకు అభివృద్ధి జరుగుతుందని చర్చలు తావివ్వడంతో కొన్ని గ్రామాల్లో యువత విద్యావంతులు తమ గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రచించి ఓటు అడిగే నాయకునికి కాగితం ఇవ్వాలని సిద్ధమైనట్లు తెలుస్తోంది. దారి వెయ్యని నాయకుని వెంట వెళతారో లేక ప్రశాంత ప్రయాణానికి ప్రశ్నిస్తారో ప్రజలే మేలుకోవాలి.

పోటీలో ఉన్న అభ్యర్థులు ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించుకోవాలి

- అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్‌వి.షిండే
- అభ్యర్థులు ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చుల వివరాలను రోజువారి రిజిస్టర్లలో నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 1 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చు వివరాలను తనిఖీ చేసే కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం పోటీలో వున్న అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాలను ఎప్పటిప్పుడు ఆడిట్ చేయించుకోవాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థులు 95 లక్షల రూపాయలకు మించి ఖర్చు చేయడానికి వీలు లేదన్నారు. ఎన్నికల కమీషన్ ఆమోదించిన రేట్ల ప్రకారం ఖర్చులు చూపించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ (19) అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించి పోటీలో వున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చుల వివరాలను వారికి ఇచ్చిన నమూనాలో రోజువారిగా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. మే 1 నుండి 5వతేదీ, 10వతేదీల్లో మూడు రోజులు అనంతపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో వుంటారన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు ఎన్నికల ఖర్చు వివరాలను పరిశీలన నిమిత్తం ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి వుంటుందన్నారు. ఏవైనా సందేహాలు వుంటే అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపలినవినూత్న, ఎక్సైండిచర్ నోడల్ అధికారి అరుణకుమారి, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు, అభ్యర్థులు

మా మేనిఫెస్టో చూసి ప్రకాష్‌రెడ్డికి వణుకు పుట్టింది

- ఓటమి తప్పదనే పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నాడు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, మే 1 ప్రభాతవార్త

టిడిపి, బిజెపి, జనసేన కూటమి మేనిఫెస్టో చూసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికలప్రచారంలో భాగంగా ఆమె రాప్తాడు మండలం పాలబావి, చెర్లోపల్లి, గోళ్లపల్లి, చాపట్ల, హంపాపురం గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఆమెకు పూల వర్షంతో స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఆమెను సత్కరిస్తూ కార్యకర్తలు, నాయకులు, అభిమానం చాటుకున్నారు. రోడ్ షోలు, ఇంటింటా ప్రచారాలు నిర్వహిస్తూ, ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఈ ప్రభుత్వంలో గ్రామాలు ఎంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయో మీకు తెలుసన్నారు. రోడ్లు, తాగునీటి సమస్య, కమ్యునిటీ భవనాలు ఇలా అనేక సమస్యలు కనిపిస్తున్నాయని, ఈ ఐదేళ్లలో ఒక్క పని కూడా చేయలేదన్నారు. ఈ గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది నా హయాంలోనే అన్నారు. అనంతరం టిడిపి, బిజెపి, జనసేన కలసి విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో చూసి ప్రకాష్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ఇప్పటికే ఓటమి తప్పదని భావిస్తున్న తరుణంలో ఈ మేనిఫెస్టో రావడంతో ప్రకాష్‌రెడ్డి ఉన్న కొద్దిపాటి ఆశలు గల్లంతయ్యాయన్నారు. అందుకే పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని సునిత విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4న హిందూపురానికి సిఎం జగన్

హిందూపురం, మే 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 4వతేదీన హిందూపురానికి రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు మూడు నియోజకవర్గాల చొప్పున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో శ్రీసత్యసాయి జిల్లాలో పార్లమెంట్ కేంద్రం హిందూపురంలో బస్సు యాత్ర నిర్వహిస్తారు. స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో హెలికాప్టర్‌లో ఉదయం 10 గంటలకు దిగుతారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో అంబేద్కర్ సర్కిల్ చేరుకుని బహిరంగసభలో ప్రసంగిస్తారు.

ఎన్నికలకు సన్నద్ధంగా ఉండండి

- పోలింగ్ శాతం పెంచాలి - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, మే 01, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎన్నికలు సమీపిస్తున్నతరుణంలో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని ఎన్నికలనిర్వహణకు అన్ని విధాల సన్నద్ధం కావాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్ఓ కొండయ్యతో కలసి జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలనిర్వహణకు సంబంధించి పని చేస్తున్న అన్ని నోడల్ టీమ్‌లు సమన్వయ సహకారాలతో అప్రమత్తంగా ఉంటూ ఆయా విభాగాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. 1 పార్లమెంట్, 6 అసెంబ్లీ స్థానాలకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వసతులను ఆర్ఓల ద్వారా ఆరాతీశారు. పోలింగ్ రోజున కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరగాలని, ఎన్నికల విధులు నిర్వహించేప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను ఫెసిలిటేషన్‌సెంటర్‌లో వినియోగించుకోవాలని, ప్రతి నియోజకవర్గంలో బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్‌ల పంపిణీ, వేగవంతం చేయాలని, ఈ నెల 4,6 తేదీల్లో పిఓలు, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. నేడు ఈవిఎం రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, ముఖ్యంగా ఎన్నికల కమీషన్ ఇచ్చిన గడువులోగా హోం ఓటింగ్ పూర్తి చేయాలని, ముఖ్యంగా ఎన్నికల కమీషన్ ఇచ్చిన గడువులోగా హోం ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. 85 సంవత్సరాల సీనియర్ సిటిజన్‌లు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమీషన్ కల్పించిన నేపథ్యంలో అర్హులైన వారిని గుర్తించి హోం ఓటింగ్‌కు అవకాశంకల్పించాలని, ఇందుకు సంబంధించి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆమోదించి వారికి ఇంటి వద్దనే ఓటు వేసేలా టీంల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని, రూట్ మ్యాప్, షెడ్యుల్ ప్రకారం హోం ఓటింగ్ ప్రక్రియ పూర్త చేయాలని ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఓటరు తమ ఓటు హక్కువినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జయరాం ఎంట్రీ ఆరంభ శూరత్వమేనా..!

- పార్టీలో కనిపించని మునుపటి జోష్
- దరిచేరిన నాయకులకు దక్కని గౌరవం
- బహిర్గతమవుతున్నవర్గ విభేదాలు
- సవాళ్లుగా మారిన వార్డు ఇన్‌చార్జ్‌ల సఖ్యత

అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు టిడిపి టికెట్‌దక్కించుకున్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న రీతిలో ప్రచారం సాగుతోంది. గుమ్మనూరు సోదరులను ఇన్‌చార్జ్‌లుగా నియమించి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని అభిప్రాయం పార్టీ క్రియాశీలక నాయకుల్లో కనిపిస్తోంది. గుంతకల్లు మున్సిపాలిటీ, గుత్తి పట్టణాల్లో వార్డులు అక్కడక్కడ కొత్తవారు చేయడంతో పాతవారికి కొత్తవారికి గ్యాప్ ఏర్పడుతోందని విమర్శలు అర్థమవుతున్నాయి. మాజీమంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లులో ఎంట్రీ ఆరంభ సూరత్వమేనానని ఆరోపణలు వస్తున్నాయి. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం వివాదాలకు పెట్టింది పేరు. ఆయన ఏమి చేసినా చర్చ జరగాల్సిందే. ఊహించని విధంగా గుంతకల్లు నియోజకవర్గం టిడిపి టికెట్ దక్కించుకొని వార్తల్లో నిలిచారు. గుంతకల్ ప్రాంత తెలుగు తమ్ముళ్లు ఆయన రాకను ముక్తకంఠంతో ప్రకటించినా అధిష్టానం ఆశీస్సులతో ఆయన రాక అనివార్యమైంది. అయితే గుంతకల్లులో ఆయన ఆర్భాటంగా అడుగుపెట్టేనా ఆరంభ శూరత్వంగా ఉందని అభిప్రాయం ఉంది. బిసి సామాజిక వర్గం (వాల్మీకులు)తోపాటు పలు వర్గాల ప్రజలు, నాయకులు మొదట్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అయితే గుమ్మనూరు సోదరుల నిర్ణయాలు నచ్చకో ఏమో కొద్ది రోజుల్లో పార్టీలో మునుపటి జోష్ కనిపించకపోగా పార్టీలో చేరిన నాయకులకు గౌరవం దక్కడం లేదని అభిప్రాయం ఉంది. మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌తోపాటు మరో రెండు వర్గాలు టిడిపిలో కొనసాగుతున్నాయి. అయితే మాజీ ఎమ్మెల్యే వెంకట శివుడు యాదవ్‌తో పాటు మరో రెండు వర్గాలు టిడిపిలో కొనసాగుతున్నాయి.

మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం

అయితే మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌తో గుమ్మనూరు జయరాం, రాజీ క ఉదుర్చుకున్నాక వర్గ విభేదాలు బయటకు రావడం ప్రారంభమయ్యాయి. పట్టణ శివారులోని ఓ కళ్యాణమండపంలో అభ్యర్థి గుమ్మనూరు జయరాంతోపాటు, మాజీ ఎ మ్మెల్యే జితేంద్ర గౌడ్, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో విభేదాలు బగ్గుమనుడమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.స్టాజ్ పైకి తమను పిలవలేదంటూ నాయకులు అసహనం వ్యక్తం చేశ్శారు. అంతేకాకుండా సీనియర్ నాయకులను ముందస్తుగా ప్రచారానికి పిలవకపోవడంతో పాటు మ ఉక్క ముఖం తెలియని వారిని వెంట బెట్టుకొని ప్రచారాలు నిర్వహిస్తుండటంతో సీనియర్లు అలక భూనినట్లు తెలుస్తుంది. వీటికి తోడు మూడు పార్టీలు కలవడంతో వార్డు ఇన్‌చార్జ్ సమస్య సవాలుగా మారింది. నామినేషన్ రోజు డబ్బు పంపకాల విషయంలో ఓ పార్టీకి సంబంధించిన నాయకులు బహిరంగంగా వాగ్వివాదానికి దిగడం చర్చ నీయంశంగా మారింది. పాత కొత్త చేరికలతో వార్డు ఇన్‌చార్జ్‌లు పెరిగిపోయారు. తమకు అంటే తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్‌చార్ జ్‌లు పట్టుబడుతుండడంతో వారిని సముదాయించడం గుమ్మనూరు సోదరులకు సవాళ్లుగా మారింది. వీటన్నింటికీ తోడు ఒక నాయకుడు అభ్యర్థి దగ్గరికి వెళితే.. తమ సోదరులను కలవండని చెప్పడంతో వారు అన్నదమ్ముల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు సార్లు ఇలా తిరిగి విసుగెత్తి పోతున్నారు. ఇన్ని సవాళ్ల మధ్య గుమ్మనూరు జయరాం, గుతకల్లు నియోజకవర్గంలో ప్రచారంలో ఏ విధంగా ముందుకు పోతాడో వేచి చూడాల్సిందే.

టిడిపి నేత జయరాంనాయుడు అరెస్ట్‌తో దద్దరిల్లిన అనంత

- వన్ టౌన్, త్రి టౌన్ పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళనలు - డిఎస్పీ, సీఐలను ఎన్నికల విధుల నుంచి తప్పించాలి
- ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే అక్రమ అరెస్టులు.. దగ్గుపాటి - ఎన్నికల కమిషన్‌కు, అబ్జర్వర్లకు ఫిర్యాదు

అనంతపురం అర్బన్, మే 1 ప్రభాతవార్త

ఓటమి భయంతోనే వైసీపీ తమదైన కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, ఎలాగైనా టిడిపి శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోందని అనంతపురం అర్బన్ ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం వైసీపీ నేత నగేష్‌పై దాడే అందుకు నిదర్శనం అన్నా రు. ఈ కేసులో మొత్తం 15 మంది టిడిపి నాయకులపై కేసులను నమోదు చేశారన్నారు. ఈ కేసులో ఏ మాత్రం సంబంధం లేని టిడి పి నేత జయరాంనాయుడుని అరెస్టు చేయడం అన్యాయమన్నారు. అర్ధరాత్రి జయరాంనాయుడుని అరెస్టు చేసి రాత్రంతా స్టేషన్లుచుట్టూ ఎందుకు తిప్పారని నిలదీశారు. జయరాంనాయుడుని ఎక్కడ ఉంచారో చెప్పా లని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న టిడిపి నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపా టి ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. స్టేషన్ ఎదుట బైఠాయించిపోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యకర్తలు నాయ కులు భారీ స్థాయిలో తరలిరావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఆదోళనలో జయరాంనాయుడు సతీమణి హరిత కూడా పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు , ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

డిఎస్పీ, సీఐపై ఎ న్నికల అధికారులకు ఫిర్యాదు : అనంతపురం అర్బన్ డిఎస్పీగా పని చేస్తున్న వీర రాఘవరెడ్డి మొదటి నుంచి వైసీపికి అను కూ లంగా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో జరి గిన మున్సిపల్ ఎన్నికల పంచాయితీ ఎన్నికల్లో కూడా ఇలాగే టిడిపి నాయ కులను భయాందోళనకు గురి చేసే వైసీపీ అనుకూలంగా వ్యవహరిస్తున్నార న్నారు. డిఎస్పీ గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే అనంత సహకారంతో ఇక్కడే తిష్ట వేశారన్నారని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం అన్ని అం శాలు పరిశీలించి 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఓటమి భయంతోనే ఎమ్మెల్యే అరెస్టు చేయించారు : దగ్గుపాటి ప్రసాద్ : ఈ ఘటనపై దగ్గుపాటి ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. గత పదిరోజులుగా డిఎస్పీ వీర రాఘవరెడ్డి కొందరు సిఐలు టిడిపిపై కక్షపూరితంగా వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశ్శారు. వెంటనే డిఎస్పీతోపాటు వైసీపీకి కొమ్ముకాస్తున్న సిఐలనున సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీ నాయకుల అరాచకాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.. అంబికా లక్ష్మీనారాయణ ఎన్నికల్లో గెలవలేమని చెప్పి వైసీపీ నాయకులు జిల్లా వ్యాప్తంగా అరాచకాలకు తెర లేపారని ఇందులో భాగంగా జయరాం నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారని ఎంపి అబ్యర్థి అంబికా లక్ష్మినారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి : టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ : .వైసీపీ నాయకులకు ఓటమి తెలిసిపోయి ఇలాంటి అరాచకాలకు తెరలేపారని, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్టీ మారామని నా భర్తను అరెస్టు చేశారు.. హరిత : నెల రోజులక్రితం వరకు మేము వైఎస్ఆర్‌సిపిలో ఉన్నామని అయితే అక్కడ విధానాలు నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరామన్నారని జయరాంనాయుడు సతీమణి హరిత అన్నారు. పార్టీ మారినందుకే తమపై ఇలా కోపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కేసుతో మా భర్తకి ఎలాంటి సంబంధం లేదని కేవలం వారి వ్యక్తిగత కారణాలతో గొడవలు జరిగితే ఇలా అక్రమ అరెస్టు చేయించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్త ఆచూకీ తెలపకుండా అర్ధరాత్రి నుంచి వేదించారని ఆమె పేర్కొన్నారు.

02ATP27_02ATP27.qxd 01-05-2024 PM 11:17 Page 1

50కుటుంబాలు టిడిపిలో చేరిక

కణేకల్లు, మే 01 ప్రభాతవార్త:

పార్టీలో చేరిన వారికి కండువ వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండల కేంద్రం లోని నేసేపేట ప్రసాద్ ఆధ్వర్యం లో బుధవారం 50కుటుంబాలు రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసు లు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని పసుపు తీర్థం పుచ్చుకు న్నారు. ఈ సందర్భంగా నేసేపేట ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. బడుగు, బలహీన, బీసీ వర్గాలకు అండగా చేయూత నిస్తుంనది తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో మహిళల కోసం ప్రత్యేకమైన మేనిఫెస్టో తయారు చేశారని, మహిళలకు ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న ఒక్కొక్కరికి రూ.15వేలు, ప్రతి మహిళకి రూ.1500, ఫెన్షన్ రూ.4వేలు ఇలాప్రజలకు ఉపయోగపడేపథకాలు మేనిఫెస్టోలో పెట్టారన్నా రు. తెలుగుదేశం పార్టీకి తోడుగా జనసేన, బిజెపి కూటమితో రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని తెలుగుదేశంపార్టీ ఏన్డీఏ కూటమిద్వారా అధికారిన్ని చేజి క్కించుకుంటుందన్నారు. ఆనాడు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో బడుగు, బలహీన, బిసి, మైనార్టీలకు పెద్దపీట వేశారన్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థి కాలవశ్రీనివాసులు, ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఇద్దరు బీసీ నాయకులన్నారు. వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు, కన్వీనర్ కలేకుర్తి లాలేప్ప, బిటి రమేష్‌బాబు, నాగేపల్లి వెంకటేశులు, రైతుడిపో చాంద్‌బాషా 50కుటుంబాల సభ్యులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

కార్మికుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలను చేస్తాం

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున

రాయదుర్గం, మే 01 ప్రభాతవార్త:

మేడేను జరుపుకుంటున్న కార్మికులు...

కార్మికుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటా లను కొనసాగిస్తా మని సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి బి.మల్లికార్జున పేర్కొన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రధానంగా మేడే సందర్భంగా కార్మికులకు రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఏర్పడిన ఆ ప్రభుత్వంతో ఎదురోడి కార్మికుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు మరియు కార్మిక చట్టాల మార్పుకు వ్యతిరేకంగా కార్మికవర్గం అంతా కూడా ఐక్యమై ఆ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.నాగరాజు, చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు తిమ్మరాజు, సిఐటటియు నాయకులు శంకర్, రమేష్, అంజి, నాగేంద్రనాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు శ్రామికులు దేశానికి వెన్నెముక లాంటి వారు

- సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు

కణేకల్లు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:

మేడేను జరుపుకుంటున్న కార్మికులు

కార్మికులు ఛమ టార్చి పనిచేయడం వల్లనే దేశం ముందు కు సాగుతుందని దేశానికి శ్రామికులు కూడా వెన్నెముక లాంటి వారని సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు పేర్కొన్నారు. కణేకల్లు మండల కేంద్రం సిఐటియు ఆటో స్టాండ్ వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి సమా జంలో కార్మికులశ్రమ ఎంతోఉందని గత నేటిప్రభుత్వాలు శ్రామికుల కార్మి కుల శ్రమ దోపిడి చేస్తున్నారన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడి చేస్తున్నారన్నారు. ఉద్యోగభద్రత లేకుండా పోయిందన్నారు. ఇప్పటి కైనా కార్మికుల శ్రమను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయుబ్, బాలాజీ, సిఐటియు సభ్యులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురై మహిళ మృతి...

డి.హీరేహాళ్, మే 01 ప్రభాతవార్త:

పాము కాటుతో మృతి చెందిన కవితమ్మ(35)

డి.హీరేహాళ్ మండ లం మురడి గ్రామానికి చెందిన కవితమ్మ(35) సోమవారం వేకువ జామున పాము కాటు కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించి నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు భర్త, కుమారుడితో పాటు ఇంటి ఆరు బయట నిద్రిస్తుండగా సంఘటన చోటుచేసుకుందని చెప్పారు. పాము కాటుకు గురైన ఆమెను గమనించిన ఇరుగు పొరుగు వారఉ హుటాహుటిన మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. పాము కాటుకి గురై చికిత్స పొందుతూ ఆమె కన్నుమూసిందని భర్త దాసప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై చెప్పారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ మద్యం కేసులో ముద్దాయిలు అరెస్టు...

డి.హీరేహాళ్, మే 01 ప్రభాతవార్త:

కర్ణాటక మద్యం చూపుతున్న ఎస్సై

కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టుచేసి మద్యం ప్యాకెట్లను సీజ్ చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి చెప్పారు. బుధవారం డి.హీరేహాళ్ మండలం కాదలూరు చెక్‌పోస్టు వద్ద తమ సిబ్బంది, చెక్‌పోస్టు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా ముద్దా యిలు మండల పరిధిలోని గొడిశెలపల్లి నారాయణరెడ్డి, మెకానిక్ వీరేష్‌లు పట్టుపడ్డారని ఆయన తెలిపారు. కర్ణాటక ఉర్తాల్ వైపు నుండి వస్తున్న మోటార్‌సైకిల్‌ను తనిఖీ చేయగా కర్ణాటక మద్యం 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు 8కేసులు మద్యం బాక్సులఉ పట్టుబడినట్లు ఆయన తెలిపారు. ఈ మద్యం 69.12లీటర్లని దీని విలువ రూ.30,720లు ఉందని మొత్తం 768టెట్రా ప్యాకెట్లు, మోటార్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చెప్పారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

వేణురెడ్డిని కలిసిన యువకులు

వేణురెడ్డితో కిరికెర గ్రామానికి చెందిన యువకులు

హిందూపురం టౌన్, మే 1 ప్రభాతవార్త

హిందూపురం కిరికెర పంచాయతీకి చెందిన యువకులు బుధవారం కౌన్సిలర్ చిన్నమ్మ నాగరాజు ఆధ్వర్యంలో హిందూపురం వైసిపి నాయకులు వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీరామ్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, మే 1 ప్రభాతవార్త

తూముకుంట పారిశ్రామికవాడలో బుధవారం మేడే వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షులు రవికు మార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో కూడా మేడే వేడుకలు నిర్వహించారు.

ఘనంగా మే డే నిర్వహించిన సిఐటియు కార్మికులు

బెలుగుప్ప, మే 1 ప్రభాతవార్త

జెండాను ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు

మండల కేంద్రంలో సిఐటియు కార్యాలంలో మే డేను కార్మికులు ఘనంగా నిర్వహించారు. మొదటగా సిఐటియు జెండాను ఎగురవేసి కార్మికులు వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేసి, మండల సిఐటియు అధ్యక్షులు మాట్లాడుతూ.. ఆ రోజు అమెరికాలో ఏర్పాటు చేసిన 1886లో కార్మికుల హక్కుల కోసం పోరాడి ఈ రోజు మేడే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, భీమన్న, ఎరిస్వామి, వెంకటేషులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం.. ఆలోచించి ఓటెయ్యండి

- వైఎస్ఆర్‌సిపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, మే 1 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న వై.విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతకు ముందు ప్రభుత్వా నికి జగన్‌మోహ న్‌రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను చూడండి ఈ ప్రభు త్వంలో మీకు మంచి జరిగిందా లేదా అనేది ఆలోచించి ఓటయ్యాలని వైఎస్ ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థిపై విశ్వేశ్వ ర్‌రెడ్డి ప్రజలకు పి లుపునిచ్చారు. బెలుగుప్ప మండలం తగ్గుపర్తి, వీర్పి గ్రామాల్లో బుధవారం వైఎస్ఆర్‌సిపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కూడళ్లలో జరిగిన బహిరంగ సభల్లో వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఐదేళ్లలో మనకు ఏమి మంచి జరిగిందో చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, వైస్ ఎంపిపి పుష్పవతి, జడ్పిటిసి త్రిలోక్‌నాథ్‌రెడ్డి, నరేంద్రకుమార్, హనుమంతప్ప, ఎస్‌కె ఎరిస్వామి, ఎస్‌కె మల్లికార్జున, శ్రీనివాసులు, తిరుమల దాసు, గోపాల్, ఎరిస్వామి, ఆదెప్ప, విజయ్, ఎరిస్వామి, నాగరత్నం, సీర్పిగోపాల్, బాబు, రమేశ్వర్‌రెడ్డి, తాతప్ప, అశోక్, దాసు, జెఎస్‌సి కన్వీనర్ శ్రీనివాసులు, అధ్యక్షులు మచ్చన్న, పూల ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి, రామాంజినేయులు, శ్రీనివాసులు, రమేష్, రుద్రానంద, తిమ్మారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే గౌడ్

గుత్తి, మే 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుంతకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జితేందర్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాలు జారీ చేశారు. నియోజ కవర్గంలో బలహీనవర్గాలకు పార్టీ పరంగా అండగా ఉన్న జితేందర్‌గౌడ్ కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. తన నియామకానికి సహకరించిన చంద్రబాబునాయుడుకు, అచ్చం నాయుడుకు మాజీ ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయనకు పదవి ఇవ్వడం పట్ల పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

తగ్గిన చింతపండు ధర...

రాయదుర్గం, మే 01 ప్రభాతవార్త:

రాయదుర్గం మార్కెట్లో నిర్వహించిన వేలంపాటలో చింతపండు ధర ఈ వారం తగ్గినట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి శ్రీనివాసులు బుధవారం పేర్కొన్నారు. రాయదుర్గం, గుమ్మఘట్ట, హిరేహాళ్ ప్రాంతాల నుండి 25మందిరైతులు మార్కెట్‌యార్డుకు 63క్వింటాళ్ల చింతపండు తీసుకువచ్చినట్లు తెలిపారు. చపాతి రకం రూ.5వేల నుండి రూ.6,200 వరకు ధర ఫలికిందన్నారు. అదే విధంగా కారిపులి రకం రూ.11వేల నుండి రూ.11,500వరకు ధర ఫలికినట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడ సేకరించిన చింతపండును సుధీర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రామగిరి మండలం కొండాపురం పంచాయితీకి చెందిన 10 టీడీపీ కుటుంబాలు వైసీపీలోకి చేరిక

రామగిరి, మే 1 ప్రభాతవార్త



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

మండలంలోని కొండాపురం పంచాయి తీకి చెందిన టిడిపి నాయకులు కె.సుధా కర్‌నాయుడు, కే.ప్రభా కర్‌నాయుడు, ఎట్టి గోవిందప్ప, ఎట్టి లక్ష్మి నరసమ్మ, కోలాట తిమ్మయ్య, కోలాట నాగమ్మ, అంగడి నారాయణప్ప, కె.మధులత, టి.ఆర్ నేత్ర, కె.వెంకటలక్ష్మమ్మ తదితరులు ఎమ్మెల్యేతో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. చేచరిన వారికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి వైఎస్ఆర్‌సిపిలోకి ఆహ్వానించారు.

డాక్టర్ శంకరప్ప సేవలు మరువరానివి

నివాళులర్పిస్తున్న మాజిమంత్రి పల్లె,టిడిపి నాయకులు

పుట్టపర్తి మే 01 ప్రభాతవార్త

మాజి సూడా చైర్మెన్ ప్రజావైద్యుడు తెలుగుదేశం దివంగత నేత డాక్టర్ శంకరప్ప సేవలు మరువరానివని మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం డాక్టర్ శంకరప్ప16 వర్ధంతిని మామిళ్ళకుంట క్రాస్ నందు అతని సమాధి వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి టిడిపి నాయకులు కడియాల సుధాకర్,బెస్త చలపతి,మాజి ఎడిసిసి చైర్మెన్ సరిపుటి సూర్యనారాయణ,కమ్మ సంఘం అధ్యక్షుడు నాగన్న పిసి గంగన్న,రామ్‌లక్ష్మన్‌లు,కడియాల రాము,బాలాజి విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్,మాజి సర్పంచ్ చంద్రశేఖరప్ప,కిలారి చంద్రశేఖర్,ఎంపిటిసి గోపాల్ డీలర్ నారాయణస్వామి,ఆయన సమాధి వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శంకరప్ప ప్రజల మనిషి అని ఆయన వైద్య వృత్తిలోనే కాక తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశారని అందుకే ఆయనను నేటికి మరువలేదని తెలిపారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డాక్టర్ శంకరప్ప అభిమానులు, బంధువులు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడడానికి ఎన్నికలే నాంది - సిపియం

పుట్టపర్తి మే 01 ప్రభాతవార్త

ర్యాలి నిర్వహిస్తున్న సిపియం నాయకులు,కార్మికులు

కార్మికవర్గం తమ హక్కుల సాధనకో సం ప్రతిన బూని భారతదేశాన్ని పట్టిపీ డిస్తున్న మతోన్మాద శక్తుల నుండి దేశా న్ని కాపాడుకోవడా నికి 2024 ఎన్నిక లు నాంది కావాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పేర్కొన్నారు.ఆయన బుధవారం పుట్టపర్తి ప్రశాంతి గ్రామంలోని సిపియం కార్యలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ ఆటో యూనియన్ నాయకులు పెడపల్లి బాబావళి,శ్రావణి,సిద్దూ,పవన్,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి ఆంజనేయులు,హరిక్రిష్ణా,ప్రతాప్ రెడ్డి,ఎస్టి,ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఓపి రెడ్డి ,నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఐనా ఉక్కు ఫ్యాక్టరిని అమ్మేందుకు లేదా నిర్దాక్ష్యన్యంగా ముసివేయడానికి కేంద్రవ చర్యలు చేపడుతుందని,దానిని తిప్పికొట్టాలని అన్నారు.వందల సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి కేవలం నాలుగు లేబర్ కోర్టులను తీసుకరావడం భాధాకారం అన్నారు.ఉన్న హక్కులను కాల రాస్తే పెట్టుబడిదారులకు సంపదనంతా దొచి పెట్టడం వలన ప్రభుత్వం నిర్వీర్యమవుతుందని ప్రపంచ వ్యాప్తంగా మితవాద శక్తులు,మతోన్మాద శక్తులు,చలరెగి పోవడంతో నిరుద్యోగం పేదరికం పెరిగి పోతుందని తెలిపారు.ఈ సందర్భంగా పుట్టపర్తి లోని గణేష్ కూడలి వద్ద నుండి మున్సిపల్ కార్యలయం వరకు ర్యాలి నిర్వహించారు.

ప్రజల భద్రత నేరాల నియంత్రణ విషయంలో పోలీసులు నిక్కచ్చిగా వ్యవహరించాలి, -జిల్లా ఎస్పి మాధవరెడ్డి

పదవీవిరమణ చెందిన ఉద్యోగులను సత్కరిస్తున్న ఎస్పి మాధవరెడ్డి

పుట్టపర్తి మే 01 ప్రభాతవార్త

పోలిసు శాఖలో సుదీర్ఘ కాలం ప్రజల భద్రత నేరాల నియంత్రణ వంటి విధలలో పోలీసులను నిక్కచ్చిగా వ్యవహరిం చాలని అలాంటప్పుడు మీ సేవలు ఎప్పటికి మరువ లేనివని జిల్లా ఎస్పి మాధ వరెడ్డి పేర్కొన్నారు.ఎస్బి సిసియస్‌లో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తు పదవీవిరమణ పొందిన అజెయ్‌కుమార్,మక్బుల్ భాషాల సోమవారం జిల్లా పోలీసు కార్యలయంలోని స్పందన ఛాంబర్‌లో ఘనంగా ఆత్మీయ విడుకోలు పలికారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో కఠినంగా ఉంటుందని,కఠినమైన పరిస్థిలను కూడా అధిగమించి పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం ప్రజల భద్రతకు నేరాల నియంత్రణ కాకుండా పోలీస్ శాఖకు ఎన్నో సేవలు అందించారని మీ సేవలు చిరస్మరణీయం అని ఎస్పి తెలిపారు.మీరు ఆయురారోగ్యలతో,కుటుంబ సభ్యుల సంతోషాల నడుమ శేష జివితాన్ని అనందంగా గడపాలని పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులునిర్వహించి ఎన్నో సమస్యలను ఎదురోడ్డి కష్టనష్టాలకు ఓర్చి పదవీవిరమణ చెందటం అదృష్టం అని వీరిని జిల్లా పోలీస్ శాఖ మరవదని ప్రత్యేక కృతజ్ఞతలు ఎస్పి తెలిపారు.అనంతరం వారిని ఎస్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి విష్ణు,ఏఆర్ డియస్పి విజయ్‌కుమార్,ఎస్బి సిఐ బాలసుబ్రమహ్యం రెడ్డి,ఏఓ సుజాత,సరస్వతి,ఆర్ ఐలు చంద్రశేఖర్,వళి,రవికుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ కొండలను మింగిన అనకొండ సవిత

- మంత్రి ఉషాశ్రీచరణ్

గోరంట్ల మే 01 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషా శ్రీచరణ్.

పెనుకొండ కొండలను మింగిన అనకొండ సవితమ్మ అంటూ మంత్రి ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు.బుధవారం గొరంట్ల పట్టణంలోని సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి వాలంటరీ రాజీనామా చేసి మంత్రి ఉషాశ్రీచరణ్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ నేను 2019లో కొన్న భూములు 10% నుండి 100% రేట్లు పెరిగాయని,కనీసం వార్డు మెంబరు కూడా కాని సవిత పై సిబిఐ కేసులు ఎలా ఉన్నాయో ప్రజలకు తెలపాలన్నారు.నేను అఫిడవిట్ లో ఏమి పేర్కొన్నానో అదే ప్రజలకు తెలుపుతున్నానని సవిత లాగా అపద్దాలతో ప్రజలను మోసం చేయలేదని తెలిపారు. ఎప్పుడు వచ్చాను అన్నది కాదు బుల్లెట్లు దిగిందా లేదా అని సవితమ్మ పై మంత్రి ఉషాశ్రీచరణ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్,జడ్పిటిసి పాలె జయరాం నాయక్,మాజి సర్పంచ్ వెంకటశివారెడ్డి,హరినాథ్‌రెడ్డి,గంపల రమణారెడ్డి,పాటూరి శంకర్‌రెడ్డి,వైస్ ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి,తులసి,శివమణిరెడ్డి,అంగడి నారాయణరెడ్డి,సాయి,ఆటో సోము,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయించిన, నిలువలు ఉంచిన కఠిన చర్యలు

- ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికారి సహదేవన్

పుట్టపర్తి మే 01 ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం సుఖం చెల్లించని మద్యం విలువలు రవాణా,సరఫరా చేసిన విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వాసుదేవన్ హెచ్చరించారు.బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తు ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి ఎక్సైజ్ శాఖ మద్యం దుకాణాలనుంచి పెద్ద మొత్తంలో అమ్మిన విజయాలను గుర్తించి ఎనిమిది కేసులు నమోదు చేశామన్నారు.8మందిని అరెస్టు చేసి ముగ్గురు సేల్స్ మెన్,ఒక సూపర్వైజర్ పై కేసు నమోదు చేసి ఉద్యోగాల నుండి తొలగించడం జరిదిందన్నారు.కొడ్‌ను అతిక్రమించి రాజకీయ సభలో ముగ్గురు మద్యం సేల్‌మెన్ లను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందన్నారు.అన్ని దుకాణాలనందు అమ్మకమునకు సంభందించి నిర్దేశిత సమయాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు.అన్ని మద్యం దుకాణాలనందు సిసి కెమెరాలు అమర్చమని లిక్కర్ రవాణా చేసే వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికల దృష్ట్యా అక్రమ నిల్వలు,అక్రమ రావాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాలసముద్రంలో ఘనంగా మేడే వేడుకలు

గోరంట్ల మే 01 ప్రభాతవార్త

మేడే వేడుకల్లో పాల్గొన్న సిపియం నాయకులు

మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలోని సిపిఎం కాలనిలో కార్మికులు ఘనంగా మేడే వేడుకలను జరుపుకున్నారు.మొదట సిపిఎం కాలనివాసి కామ్రేడ్ అంజనా దేవి పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి కొండా వెంకటేశులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మనుమయ్య మాట్లాడుతూ మేడేకార్మికుల ప్రాణత్యాగాలతో ఏర్పడినదని, కార్మికుల హక్కుల కోసం, బానిసత్వ విముక్తి కోసం జరిగిన సమరశీల పోరాట ఘట్టం,నేటి కార్మికులు చట్టాలను ప్రభుత్వాలు నర్వీర్యం చేస్తున్నాయని వీటి రక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మికులు ఐక్యంగా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికసంఘం జిల్లాకమిటిసభ్యులు నాగ భూషణ, ఇండ్లస్థలాల పోరాటకమిటి నాయకులు స్వర్ణలత,ఆంజనేయులు, నంజుండప్ప,గంగరత్నమ్మ,శోభా,గంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తమ్మినేని నటేష్ చౌదరి

అనంతపురం అర్బన్, మే 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా అనంతపురం అర్బన్‌లోని 37వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తమ్మినేని నటేష్ చౌదరిని నియమిస్తున్నట్లు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాలు జారీ చేశారు. టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నటేష్ చౌదరికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. తన నియామకానికి సహకరించిన చంద్రబాబునాయుడుకు, అచ్చం నాయుడుకు తమ్మినేని నటేష్ చౌదరి కృతజ్ఞతలు తెలియజేశారు.

కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాలు

గోరంట్ల మే 01 ప్రభాతవార్త

రాజినామా పత్రాలను సమర్పిస్తున్న వాలంటీర్లు

మండల పరిధిలోని మందలపల్లి సచివాల యం కరావులపల్లి తండాకు చెందిన నలుగురు వాంలంటీ ర్లు బుధవారం రాజీ నామా చేశారు. రాజినామా చేసిన వారిలో మదన్ నాయక్, సందర్ నా

కనగానపల్లి మండలం పర్వతదేవరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కనగానపల్లి మండలం పర్వతదేవరపల్లి గ్రామంలో పర్యటించి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ది పొందిందన్నారు. పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలోమండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపి టిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారథులు, మండల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి : యుటిఎఫ్ నేతల పిలుపు

అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త

మే డేను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయుడు అధ్యక్షతన అనంతపురం యుటిఎఫ్ భవన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పురోగాభివృద్ధిలో కారి మకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కార్మికులు, కర్షకులు దేశానికి రెండు కళ్లలాంటి వారని, నిరంతరం వారు స్వేదం చిం దిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, బికె.నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి వీరేశ్వరా చారి నాగేంద్ర, శేషప్ప హెంద్రీ బాషా ప్రజ్ఞ సురేష్ కొండప్ప పవన్‌కుమార్ గంగాధర్, బాలసుబ్రహ్మణ్యం టౌన్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మే డేను నిర్వహిస్తున్న యుటిఎఫ్ నేతలు

తంబళ్ళపల్లి త్రాగునీటి సమస్య పోలీస్‌స్టేషన్‌కు చేరిన వైనం

- పబ్లిక్ ప్రాపర్టిని ధ్వంసం చేశారంటూ గ్రామస్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సిఐ డౌన్ డౌన్ అంటూ పోలీస్‌స్టేషన్ ముందు మహిళల ఆందోళన

పామిడి, మే 01 ప్రభాతవార్త

మండల పరిదిలోని నీలూరు గ్రామపంచాయతీ తంబళ్ళపల్లి త్రాగునీటి సమస్య ఓసిలకు ఎస్సీ బిసిల మధ్య వివాదం చెలరేగి బుదవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఓసిలు తమకు నీటిని సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారని ఎస్సీ, బిసి కులస్థులు ఆరోపిస్తున్నారు. త్రాగునీటితో ఓసిలు ఆకుకూరలు కూరగాయలు పండించుకుంటున్నటికీ అధికారయంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదని ఎస్సీ, బిసిలు వాపోతున్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులు ప్రజాప్రతినిదులకు పలుమార్లు ఫిర్యాధు చేసినా స్పందించిన దాఖాలాలు లేదన్నారు. త్రాగునీరు సరఫరా కాకపోవటం కారణంగా ఇబ్బందులకు గురవుతున్న తామంతా అందరూ కలిసి కొంత సొమ్మును పోగుచేసుకుని స్వచ్ఛందంగా పైప్‌లైన్ కోసం జేసిబితో తవ్వుకుంటున్న తరుణంలో సిఐ రాజశేఖర్‌రెడ్డి అక్కడకు వచ్చి మీరు ఇలాంటి పనులు ఎలా చేపడుతారని మీ అందరిపై పిడియాక్టును నమోదు చేసిన నెల రోజులు జైలుకు పంపిస్తామని మాపైనే ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ మాలో కొందరిని అదుపులోకి తీసుకుని జేసిబిని పోలీస్‌స్టేషన్‌కు తరలించటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు. సిఐ రాజశేఖర్‌రెడ్డి గ్రామం నుండి పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవటంతో ఆయన ఒక వర్గానికే వత్తాసు పలుకుతున్నారంటూ ఎస్సీ, బిసిలు పోలీస్‌స్టేషన్ ముందు సిఐ డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య ఉన్నట్లైతే సంబందిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలే కానీ స్వతహాగా జేసిబితో తవ్వకాలు చేపడుతూ పబ్లిక్ ప్రాపర్టీని ధ్వంసం చేయటం నేరమని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని ఇలాంటి చర్యలు మంచిది కాదని హితవు పలుకుతూ జరిగింది నేరం కాబట్టి చర్యలు తీసుకంటామని తెలియజేశారు.

సిఐ డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేస్తున్న తంబళపల్లి ఎస్సీ, బిసిలు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న సిఐ రాజశేఖర్‌రెడ్డి.

కష్టం తెలిసిన మీకే ఈ ప్రభుత్వం విలువ తెలుస్తుంది

- ఇంటి దద్దకే ప్రభుత్వ సేవలు వాలెంటీర్లు ద్వారా అందిస్తున్న ప్రభుత్వం ఇది - ఎస్‌వి యూనివర్సిటీ బోర్డు మెంబర్ నయనతారెడ్డి

రాప్తాడు, మే 1 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని రామినేపల్లి, గంగలకుంట, ప్రసన్నాయనపల్లి, చిన్మయినగర్ అయ్యవారిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు దగ్గరకు వెళ్లి ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి :చారు. యూనివర్సిటీ బోర్డు మెంబర్ తోపుదుర్తి నయనతారెడ్డి, ఈ సందర్భంగా కష్టం తెలిసిన మీకే ఈ ప్రభుత్వ విలువ తెలుస్తుంది. ఇంటి దగ్గరకే ప్రభుత్వ సేవలు వాలెంటీర్లు ద్వారా అందిస్తున్న ప్రభుత్వం ఇది. అక్క చెల్లెమ్మల కోసం ఆసరాతోపాటు సున్నావడ్డీ, చేయూత, కాపునేస్తం, ఈబిసి నేస్తం, పిల్లల చదువులకు తోడుగా విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్టెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీన్ జూటూరు శేఖర్, యల్ఐసి వెంకటరాముడు, సాకే చంద్ర, జయన్న, చిరుతల నాగేంద్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో నయనతారెడ్డి

ఏసిఏ క్యాంప్ కోచ్‌లుగా శర్మస్ వలి,కె.నరేష్, బొమ్మన్నలు - ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం క్లాక్‌టవర్,మే 1,ప్రభాతవార్త: ఏసిఏ స్కిల్ క్యాంప్ ఆంధ్రలోని వివిధ ప్రదేశాలలో జరగ నున్న ఏసిఏ నైపుణ్య శిబిరానికి కోచ్‌లుగా పి.శర్మస్ వలి,కె.నరేష్ మరియు బొమ్మన్నలను ఏసిఏ నియమి ంచింది.మే 7 నుండి 21 వరకు వైజాగ్‌లో జరగనున్న సీనియర్ ఉమెన్ టీమ్ స్కిల్ క్యాంప్ కోసం బొమ్మన్న ఎస్ మరియు సిగా నియమితు లయ్యారు. బొమ్మన్న ఏఎస్ సిఏ లెవల్ 2 ట్రైనర్‌గా అర్హత సాధించారు.అదేవిదంగా మే 7 నుండి 21 వరకు మంగళగిరిలో జరగనున్న జూనియర్ మహిళా బ్యాచ్ 1కి ఫీల్డింగ్ కోచ్ గా శర్మాస్ వలి నియమితులయ్యారు.అతను ఎస్ఎస్‌బిఎన్ ఏసిఏ, ఏడిసిఏ క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో బిసిసిఐ లెవల్ ఏ మరియు ఐసిసి లెవల్ ఏ కోచ్‌గా పనిచేస్తున్నారు.కె.నరేష్ మే 7 నుండి 21 వరకు మూలపాడులో జరిగే జూనియర్ మహిళల బ్యాచ్ 2కి ఫీల్డింగ్ కోచ్‌గా నియమితుల య్యారు.అతను ఏడిసిఏ క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో బిసిసిఐ లెవల్ ఏ మరియు ఐసిసి లెవల్ ఏ కోచ్‌గా పనిచేస్తున్నారు.

పి.శర్మాస్ వలి, కె.నరేష్, బొమ్మన్న

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

కదిరి, మే 1 ప్రభాతవార్త

.ప్రపంచ వ్యాప్తంగా కులాలకు, మతాలకు అతతంగా జరుపుకునే వేడుక మేడే అని సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మేడే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 1886 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పనిదినం కోసం పెద్ద ఎత్తున కార్మికుల, కర్షకులు పోరాటాలు చేసిన ఫలితంగా 8 గంటల పనిదినాలను సాధించిన రోజు మేడేగా జరుపకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, మున్సిపల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరి, నాగరాజు, ఇంజినీరింగ్ సిబ్బంది రంగనాథ్, గంగాద్రి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో.. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలో అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్, సివిల్ సప్లై గోడౌన్, అంగన్‌వాడీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్ల ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు నిజాంవలి కాలనీలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు 8 గంటల పనిదినాలను సాధించుకున్నారు. కాని నేటి ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మిక చట్టాలలో మార్పు లు తీసుకురావడం అన్యాయం అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికై నా కనీస వేతన చట్టాన్ని, కనీ వేతనాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, నారాయణ, ఫాజిల్, గంగప్ప, బాలకృష్ణ, తిరుపాల్, జనార్ధన, సూరి, చెన్నకృష్ణ, నరసింహమూర్తి, ఫకృద్దీన్, శివ, మహబూబ్ బాషాలు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

టిడిపిలోకి వైసిపికి చెందిన పలు కుటుంబాలు చేరిక

అనంతపురం రూరల్,మే 01 ప్రభాతవార్త:

వైసిపి నాయకులు ధర్మం పక్కన ఉంటారా,ఆధర్మం పక్కన ఉంటారో తేల్చుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు.రాప్తాడు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వైసిపి నేతలు,కార్యకర్తలు రోజురోజుకు క్యూ కడుతున్నారు.బుధవారం అనంత రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీ పామురాయికి చెందిన 13 కుటుంబాల నుంచి దాదాపుగా 45 మంది స్థానిక ఎంపిటిసి కె.లక్ష్మి విశ్వనాథ్,వెంకటేష్, పామురాయి రఘు ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు.అదే విధంగా తాటిచెర్ల గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ మల్లికార్జునతో పాటు మరో మూడు కుటుంబాలు,ధర్మభిక్షం కాలనీకి చెందిన 10 కుటుంబాలు వైసిపికి చెందిన వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సోదరులు వలన వైసిపి నాయకులకు ఏమి జరిగిందో ఆలోచించు కోవాలన్నారు. ఇంక వారి వెంట ఉంటే మీరు నష్టం తప్పద న్నారు.గ్రామాలను ఎవరు అభివృద్ధి చేస్తారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో మండల నాయకులు, పంచాయితీ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

టిడిపిలోకి చేరినవారితో మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ,నాయకులు

పలువురు వైసీపీలో చేరిక

కదిరి, మే 1 ప్రభాతవార్త

కదిరి నియోజక వర్గంలోని తలుపుల మండల పరిధిలో బత్రేపల్లి పంచాయితీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి పెద్దరమణయ్య, ఆ పార్టీని వీడి వైఎస్ ఆర్‌సిపిలో చేరారు. బుధ వారం పట్టణంలోని వైఎస్ ఆర్‌సిపి కార్యాల య ంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్. మగ్బుల్, మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కనుమరుగు అవుతున్నట ఇడిపిలో కొనసాగడం ఇష్టం లేక రాష్ట్ర భవిష్యత్తు వైఎస్ఆర్‌సిపితోనే సాధ్యమని పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుర్లి శివారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్న బిఎస్.మగ్బుల్

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O.A.No. 534 of 2023

Between :
Indusind Bank Limited. .... Applicant
And
Gandikota Anirudh And Others ...Defendants
TO,

1. Gandikota Anirudh, S/o. G.V.Somayajulu, Aged about 30 years, Occ : Business, R/o Flat No. 208, Grand Kakateeya Apartments, Ram Nagar, Ananthapuram, Andhra Pradesh-515001.
2. G.V.Somayajulu, S/o. G. Madhava Rao, Aged about 60 yrs, Occ : Business, R/o. Flat No. 208, Grand Kakateeya Apartments, Ram Nagar, Ananthapuram, Andhra Pradesh-515001.
3. Smt. Gandikota Laxmi, W/o. G.V.Somayajulu, Aged about 55 yrs, Occ : House Wife, R/o. Flat No. 208, Grand Kakateeya Apartments, Ram Nagar, Ananthapuram, Andhra Pradesh-515001. Also at : H.No. 1-12-158 on Plot No. 203, Bhudevi Nagar, Venkatapuram Village, Alwal-500010.
4. Gandikota Malayya, D/o. G.V. Somayajulu, Aged about yrs, R/o. Flat No. 208, Grand Kakateeya Apartments, Ram Nagar, Ananthapuram, Andhra Pradesh-515001.
5. VENKATA PAVAN SAI HEALTH CARE, Opp : Meboob Lodge, Near Vims, Cantonment, Bellary, Karnataka-583104. Represented by its Managing Partner G.V.Somayajulu.
6. STAR DIAGNOSTICS AND CT SCAN CENTRE, Situated at Balaji Towers, Surya Nagar Bus Stop, Near Iron Bridge Old Town, Ananthapuram, Andhra Pradesh-515001. Represented by its Managing Partner G.V.Somayajulu.
7. VENKATSAI HEALTH CARE PVT LTD, Door No. 7-201, Court Road, Ananthapuram, Andhra Pradesh-515001. Represented by its Managing Partner G.V.Somayajulu.

NOTICE

Please take notice that the Applicant had filed the above O.A. seeking order directing the Defendants to pay an amount of Rs. 80,80,433/- towards Loan Account Nos. 542000003303 & 542000003349 and others reliefs sought therein. The Hon'ble Tribunal had posted the above O.A. on **20-06-2024** for your appearance.

Hence make it convenient to appear before the Hon'ble Tribunal on **20-6-2024 at 10.30 a.m.** either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence, this NOTICE

(BY ORDER OF THE HON'BLE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II

ప్రజల జీవన ప్రమాణాలు పెంచే మేనిఫెస్టో ఇది

- మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్స్‌తో సమానం - చీకటి మానేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మగ్బుల్ అహ్మద్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

కదిరి, మే 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రం లోని ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే విధంగా ఉందని దీనిని అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని కదిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి నియోజకవర్గంలోని తనకల్లు మండలం చీకటిమానేపల్లి పంచాయితీలోని పెద్ద ఎద్దుల వాండ్ల పల్లి, పడమటి వారిపల్లి, రెడ్డివారిపల్లి, కురువ తాతన్న గారిపల్లి, ఇందుకూరు పల్లి గ్రామం, కదిరి రూరల్ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలలో మాజీ సర్పంచు బై భాస ్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడ పగడ కార్యక్రమాన్ని మగ్బుల్ అహ్మద్ నిర్వహించారు. గ్రామంలోకి ప్రవేశించగానే బాణ్బాసంచాలు పేల్చుతూ పూల వర్షంకురిపిస్తూ హ్యారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో ప్రవేశ పెట్టిన అభజవృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఏమి చేయగలమో, ఎంత మంచి చేయవచ్చో, అదే జగన్ చెప్పాడన్నారు.

నవరత్న పథకాలను మరింత మెరుగు పర్చుతూ మేనిఫెస్టోలో పొందుపరచారని ఆయన వెల్లడించారు. నిజాయి తీగా నిర్భయంగా ఎన్నికలకు వెళ్దామని చెప్పే నైజం తమ నాయకుడి దన్నా రు. పెన్షన్‌లు 3500 వరకు పెంచుతూ పోతామని, రైతు భరోసాను 56 000వేల నుంచి 80 వేలకు పెంచారన్నారు. ఇతరుల మాదిరిగా ఎన్ ్న కలు అయిపోగానే మేనిఫెస్టోను పక్కన పడేసే రకం కాదని, భగవద్గీత, ఖురా న్, బైబిల్ లాగా భావించే వ్యక్తి జగన్ అన్నారు. దేశంలో ఇంతటి మాన వత్వంతో ఆలోచించే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. కదిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంత మ్మకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త ఎస్ఎండి ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు సాధత్ అలీఖాన్, కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, నాయులు నాగభూషణంరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, రెడ్డిశేఖర్‌రెడ్డి, భక్తావల రెడ్డి, అశోక్‌రెడ్డి, బిఎస్. తబ్రేజ్, బిఎస్.సలీమ్, మెడికల్ స్టోర్ నిజాం, కార్యకర్తలు, నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మగ్బుల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : కదిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతోగెలిపించాలని సతీమణి దిల్షాద్ పర్విన్ పిలుపునిచ్చారు. బుదవారం కదిరి మున్సిపాలి టీ లోని 34వ వార్డు కౌన్సిలర్ బొబ్బిలి రవి ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగా దేవి, వైసీపీ నాయకులు షాను, సలామ్, ఆదిల్, పరికి ఫైరోజ్, సమీవుల్లా, ఖలీద్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

17వ వార్డులో ఎన్నికల ప్రచారం : కదిరి వైసీపీ అభ్యర్థి బిఎస్ మగ్బుల్‌కు మద్దతుగా మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రామిరెడ్డికాలనీలో మగ్బుల్ అహ్మద్ తనయుడు బిఎస్ అఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ కదిరి నియోజకవరగ అభ్యర్థి మగ్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మకు ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ఫ రికి నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్

ఓటర్ స్లిప్పులు పంపిణీ

పుట్లూరు. మే 1 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంది ంచి మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల బిఎల్ఒలు బుధవా రం ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను అందచేశారు. ఓటు వేసే సమయంలో స్లిప్పులు తీసుకెళ్లాలని వారు సూచించారు.

ఓటర్ స్లిప్పులు అందచేస్తున్న దృశ్యం

వైసిపిని ఓడిస్తే రాక్షసపాలన నుండి ప్రజలకు విముక్తి

- టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, మే 1 ప్రభాతవార్త

వైసిపి పార్టీని ఎన్నికల్లో ఓడిస్తే రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షసపాలనకు విముక్తి లభిస్తుందని పుట్టపర్తి తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని జెకెపల్లి, మహమ్మదాబాద్ పంచాయతీల్లో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమెకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు దశ వున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రశాంతమైన పాలన కావాలంటే టిడిపిని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి కాలేనా యక్, ఎన్నికల ఇన్‌చార్జ్ దేవరశ్యాంబాబునాయుడు, హిందూపురం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, కృష్ణమూర్తి, కుమ్మర రెడ్డప్ప, చలమయ్య, నారాయణస్వామి, బోడెప్ప, వెంకటరమణ, సుబ్బయ్య, గాండ్ల చెన్నప్ప, శంకర్‌నాయుడు, డీలర్ ప్రసాద్, రెడ్డప్ప, రామ్మోహన్‌నాయుడు, రాజా రెడ్డి, కృష్ణారెడ్డి, గ్యాస్ లక్ష్మయ్య, విశ్వనాథ్, కమ్మలు భాస్కర్, ఈశ్వరప్ప, నాగేం దర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

. ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి

బాబు హామీలు నమ్మితే ప్రజలకు వెన్నుపోటు తప్పదు

- మీడియా సమావేశంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర

కదిరి, మే 1 ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు హామీలను నమ్మితే ప్రజలకు వన్నుపోటు తప్పదని వైసీపీ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర హిందూపురం పార్లమెంట్, ఎన్నికల ఇన్‌చార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి విమర్శిం చారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వజ్ర మాట్లాడుతూ.. 2014లో ఇచ్చిన రుణమాఫీ బాండ్లు, నిరుద్యోగ భృతి, డ్వాక్రా రుణాల మాఫీ, ఇంటింటికీ ఉద్యోగం లాం టి వాటికి బాబు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలని హామీలను నెరవేర్చాలంటే రాష్ట్ర బడ్జెర్ సరిపోదని నాలుగు రాష్ట్రాల బడ్జెట్ అవసరం అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి మేనిఫెస్టోను, ఆ పార్టీ విధానాలను కూటమిలో కూటమిలోని బిజెపి కూడా నమ్మడం లేదని, అందుకే ఆ మేనిఫెస్టో మాకు సంబంధం లేదన్నట్లు బిజెపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. వాలెంటరీ వ్యవస్థపై చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లు చేసిన విషపూరిత ప్రచారాన్ని ప్రజలు మరిచి పోలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే కేంద్రం నుంచి కరువు బృందాలు, రైతు ఆత్మ హత్య పరిశీలన బృందాలు మాత్రమే రాష్ట్రానికి వస్తాయని, అదే జగన్ పాలనలో రైతు భరోసా కేంద్రాలను, విద్య వ్యవస్థలోని విప్లవాత్మక మార్పులను ఆర్‌బికె కేంద్రాల పరిశీలించేందుకు కేంద్ర బృందాలే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో బృందాలు వస్తున్నాయన్నారు. చంద్రబాబుకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉండి భూ హక్కు చట్టాన్ని అమలు చేయ బోమని, కేంద్ర ప్రభుత్వంతో హామీ ఇప్పించాలని వజ్ర డిమాండ్ చేశారు. కూటమిలోని బిజెపి బాబు మేనిఫస్టోను నమ్మడం లేదని, ఇక ప్రజలు ఏ మాత్రం నమ్ముతారో అర్థం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ నాయకులు వెంకట రామిరెడ్డి, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపంగి గోవర్ధన్‌లు పాల్గొన్నారు

మాట్లాడుతున్న వైసీపీ ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి

జగనన్న హామీలకు తిరుగుండదు - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

యల్లనూరు. మే 1 ప్రభాతవార్త

జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టమొచ్చినా నెరవేర్చి తీరుతారని ఇలాంటి నాయకున్ని మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకు

04ATP01_04ATP01.qxd 01-05-2024 PM 10:52 Page 1

బీటీపి కుడికాలువద్వారా రైతులకు సంవత్సరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తా - అమిలినేని సురేంద్రబాబు

- సాగునీరువస్తే రైతులు భూలుల్లో బంగారం పండిస్తారు - గెలిచిన ఎనిమిది నెలల్లో రోడ్ల రూపురేకలు మారుస్తా - యువతకు ఉపాధి అందించి నారుద్యోగులు లేకుండా చూస్తా

బ్రహ్మసముద్రం, మే 01 ప్రభాతవార్త,

బీటీపి కుడి కాలువద్వారా రైతులకు సంవత్సరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తానని జనసేనా.బీజేపి,తెలుగుదేశంపార్టీ ఉమ్మడి అభ్యర్తి కళ్యాణ దుర్గం ఎంయల్ఎ అభ్యర్తి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మండంలోని గుండిగానిపల్లి,పోలేపల్లి,భైరవానితిప్ప, కపటని ంగనపల్లి, శాంతినగర్, పోబ్బర్ల పల్లి.గొల్లలదొడ్డి,పడమటి కోడిపల్లి, ఎరడికె ర, మామ డూరు,పాలవెంకటాపురం, యస్కోండాపురం, సుగేపల్లి,కోనాపురం గ్రామా లలో రోడ్డుషోలో పాల్గొన్న అలిమినేని సురేంద్రబాబుకు కార్యకర్తలు, నాయ కులు ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు.రోడ్డుషోలో ప్రజలు ఉత్సా హంతో నృత్యాలుచేస్తు ప్రచారం నిర్వహించారు ప్రచారంలో సురేంద్ర బాబు మాట్లాడుతూ బ్రహ్మసముద్రం మండంలో భూములువున్న రైతులకు సాగునీటి కష్టాలను చూసాను రైతులదగ్గరవున్న భూములకు సాగునీరు అం దిస్తే బంగారం పండిస్తారు నేను గెలిచిన నామెదటి లక్ష్యంగా బ్రహ్మస ముద్రం రైతులకు సాగునీరుఇచ్చే జీవనాడి అయిన బీటీపికి సాగునీరు అందించే కాలువపనులు పూర్తిచేసి రైతులకు కుడికాలువద్వారా సంవత్స రానికి రెండు పంటలకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో అనందాలు చూడడమే నామెదటి లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. కళ్యాణదుర్గంలో అత్యంత వెనుకబడిన మండలం బ్రహ్మసముద్రం ఏగ్రామా నికి వెళ్ళాలన్నా సరైన రోడ్లులేవు నేనుగెలిచిన 8నెలల్లో రోడ్లు వేస్తానని అన్నారు.యువతకు మహిళలకు ఉపాధిలేక పోట్టచేతపట్టి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు ఇలాంటి పరిస్థితి లేకుండా యువతకు మహిళలకు ఉపాధి అందించాలన్నదే నాలక్ష్యంఅని అన్నారు.గడిచిన 5 సంవత్సరాలలో పంచాయితీల అభివృద్ధి జరగకుండా పంచాయితీలకు వచ్చేనిధులను ప్రభు త్వం వాడుకొని కనీసం ప్రజల దాహం తీర్చలేని పరిస్థితికి సర్పంచ్‌లను తీసు కొచ్చిన ఘనత జగన్‌కే దక్కు తుందని అన్నారు.రాష్ట్రం అబి. వృద్ధి చెం దాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని అ న్నా రు.చంద్రబాబు పాలనలో రాజ ధాని నిర్మించిన దానిని పక్క నపెట్టి ఇప్పటి వరకు రాజ

రోడ్డుషోలో మాట్లాడుతున్న అమిలినేని

దానిలో ఒక్క ఇటుకతో నిర్మా ణంచేపట్టలేదని అన్నారు. రైతు లకు, మహిళలు అర్థికంగా ఎదగాలంటే అది చంద్ర బాబు తోనే సాధ్యంఅని అన్నా రు. గత 5 సంవత్సరాలలో ఎంయల్ ఏగా,మం త్రిగావున్నా కళ్యాణ దుర్గం ప్రజల కుగాని కార్యకర్తలకుగాని నాయకులకుగాని మంచిచేసిన పాపా నపోలేదని మంత్రి గావుండి అభివృద్ధి చేయాల్సింది పోయి కార్యకర్తలకు ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు.కళ్యాణదుర్గంను అభివృద్ధిచేసివుంటే వైసీపి ఎంయల్ఎ టికేంట్ వేరేవాళ్ళకు ఎందుకు ఇస్తారని అన్నారు. ప్రతిఒక్కరు పార్టీలకు అతీతంగా తెలుగుదేశంపార్టీని అశీర్వదించి అధికా రంలోకి వచ్చేలా చూస్తే అటు అంధ్రా రాష్ట్రం ఇటు కళ్యాణదుర్గంకు అభివృద్ధి అంటే ఎలావుంటుందో చేసి చూపిస్తామని మే 13 జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి అశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ అభ్యర్థులు శంకర్‌నారాయణ, పెద్దారెడ్డి

- కోటకొండ శ్రీ ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంజిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలంలో బుధవారం గోపురాజుపల్లి, మొలకతాళ్ల, చిత్రచేడు, రాంపురం, రామరాజుపల్లి, చిట్టూరు, గంజికుంటపల్లి, నాగలా పు రం, కొట్టాలపల్లి, వీరన్న పల్లి,కొండూరు గ్రామాలలో వైసీపీ తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం లోక్‌స భ అభ్యర్థి శంకర్‌నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులు తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు. మొదట పెద్దవడు గూరు మండలంలోని కోటకొండ ఆంజినేయస్వామి దేవాల యంలో పూజలు నిర్వహించారు. అనంతపురం ఎంపిగా మాలగుండ్ల శంకర్‌నారా యణ, తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

మంత్రిని చేయాలని కోరుతూ శ్రీ కోటకొండ ఆంజినేయస్వామికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరం వారు గ్రామాలలో పర్యటించడం జరిగింది. గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

లేపాక్షి ఆలయం మహా అద్భుతం - నారా బ్రాహ్మణి

లేపాక్షి, మే 1 ప్రభాతవార్త

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం ప్రపంచంలోనే మహా అద్భుత మని దేవాలయమని నందమూరి బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. బుధవారం లేపాక్షి దుర్గ, వీరభద్రస్వామి దేవాల యా న్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలోని అసం పూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రా ల చరిత్రను ఆమె తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ లేపాక్షి వీరభద్రాలయంలోని శిల్పాలు, చిత్రాలు విజయ నగరరాజుల తీపి గుర్తులని పేర్కొన్నారు. అనంతరం ఆమె దుర్గాదేవి, వీర భద్రస్వామిమి విశేష పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప, ఎంపిటిసి లలితమ్మ, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, బేవనహల్లి ఆనంద్, భార్గవ్, మంగేష్, కొండూరు సర్పంచు సిద్ధార్థ, నాయకులు చంద్రశేఖర్‌గౌడ్,

లేపాక్షి ఆలయంలో నారా బ్రాహ్మణి

నారా బ్రాహ్మణికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న మండల కన్వీనర్

అంగడి అంజి, నాయనపల్లి సదాశి వారెడ్డి, ఈడిగ రమేష్, ఎన్‌బికె మూర్తి, గోవిందు, తదితరులు నారా బ్రాహ్మణి, తేజస్వినిలకు పుష్పగుచ్చాలు అందచేసి ఆలయంలోకి స్వాగతం పలికారు.

అభివృద్ధి చూసి ఆదరించండి-పథకాలు కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి

- ఆత్మకూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - పి.యాలేరులో గజమాలతో స్వాగతం పలికిన గ్రామవాసులు

ఆత్మకూరు మే 1 ప్రభాతవార్త

అభివృద్ధి చూసి ఆదరించాలని మరోమారు ఆశీర్వదించి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని వడ్డిపల్లి,తలుపూరు, సిద్దరాం పురం,పి. యాలేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ బోయ గిరిజమ్మలకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటి ంటికి వెళ్లి ప్రజలకు పథకాల గురించి వివరించి తెలియపరిచారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సా ర్‌సీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యేగా తనను,ఎంపిగా బోయ శాంతమ్మను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో ప్రజలు వైఎస్సా ర్‌సీపీకి బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన వారికి కూడా పథకాలు అందాయ ని,పథకాలు పొందిన వారు ఆలోచించి నిర్ణయం తీసుకోవలసిన సమయం వచ్చింద న్నారు. నిరు ద్యోగభృతి ఒకనెల కూడా సరిగా ఇవ్వలేని చంద్రబాబు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాడాడని ఎద్దేవాచేశారు. చంద్రబాబు అధికారం కోసం ఎన్ని నైనా తప్పుడు మాటలు మాట్లాడుతాడని మండిప డ్డారు.పరిటాల సునీత గతంలో రెండుమార్లు అపద్దాలు చెప్పి ఓట్లు వేయిం చుకుంది.చంద్రబాబు అలివిగాని హామీలు ఇస్తున్నాడని,ఆహామీలకు ఐదేళ్లుకు 6 నుంచి 50 వేల కోట్లు అవ సరం అవుతాయని,ఇంత డబ్బు ఎక్కడి నుంచి తెస్తాడని,ఈ పథకా లు అమ లు సాధ్యమేనా అని ప్రజలు ఒక్కసారి అలోచించాలని కోరారు. పరిటాల సునీత సొంత మండ లానికి ఏమి చేయ లేని ఆమె ఆత్మకూ రుకు ఏమి

ఇంటింటికి వెళ్లి ప్రచార ం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చేస్తుందని పరిటాల కుటుంబం 25 ఏళ్లు అధికారంలో ఉండి కూడా స్వంత మండలం లోని బంగారు గనులను మూసి వే యిం చుకున్నారు .పేరూ రు డ్యాంకు నీళ్లు తీసుకు రాలేద న్నారు.నేను ఎమ్మె ల్యేగా ఎని న్నైనా తర్వా త డ్యాంకు నీళ్లు,350 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ తీసుకొచ్చానన్నారు.రామగిరి మండలంలో దాదాపు 3 వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకున్నారన్నారు.ఆత్మకూరు మండలానికి తాగునీరు సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రిని ఒప్పించి 110 కోట్లు మం జూరు చేయించి పిఎబిఆర్ నుంచి ఆత్మకూరు,అనంతపురం రూరల్ మండ లాలకు తాగునీరు సమస్యను తీర్చిన ఘన వైఎస్ఆర్ ప్రభుత్వానిదని తెలియపరి చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏమి చేస్తాడో అదే చెప్పా డు.అవి చేసి చూపిస్తాడని పేర్కొన్నారు.రాబోవు ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్య క్రమ ంలో మండల నాయ కులు చంద్రశేఖర్‌రెడ్డి, వాసు దేవారెడ్డి, పి. యా లేరు సర్పంచ్ ఆరోగ్య ంరెడ్డి, వైస్‌య ంపిపి నీలి మ,నాయకులు ఫణీరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,నాగన్న క్రిష్ణ,తదితరు లు పాల్గొన్నారు.

పని గంటలు పెంచితే ప్రతిఘటన తప్పదు

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ - ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే

అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో

మేడే సందర్భంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, కొత్తూరు లారీ యూనియన్ వద్ద ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు నారాయణస్వామి, పాతూరు, కొత్తూరు హమాలీ యూనియన్ల వద్ద జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, పవర్ ఆఫీస్ వద్ద జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మున్సిపల్ కార్యాలయం వద్ద నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు చర్చ్ సర్కిల్ ఆటో స్టాండ్ వద్ద జిల్లా కార్యదర్శిరాజు, ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ గోడౌన్ వద్ద జిల్లా కార్యదర్శి శ్రీని వాసులు, మెడికల్ కళాశాల వద్ద నగర అధ్యక్షులు చిరంజీవి, సూపర్ స్పెష లిటీ ఆసుపత్రి వద్ద మెడికల్‌యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మేడే ఉత్సవాల్లో పాల్గొని ఎఐటియుసి జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికుల పర్వదినాన్ని పుస్కరించుకొని ఏఐటియుసి జెండాలను కార్మికులు పెద్ద ఎత్తున ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నో సుదీర్ఘమై నటువంటి పోరాటాలు నిర్వహించి ప్రాణత్యాగాలు చేసి బలిదానాలు చేసి సాధఙంచుకున్నటువంటి కార్మిక చట్టాలను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్ తొలగించడానికి ఆయన వ్యతిరేకించారు. రానున్న కాలంలో కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును అసంఘటిత కార్మికులందరికీ ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల కనీస వేతన బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి తీసుకొచ్చిన నాలుగు లౌబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. యాజ మాన్యం టార్గెట్లు ఇవ్వడంతో పనిభారం పెరిగి పోయి దీనితో పాటుగా 15 గంటల పని చేయవలసిన విధానం వచ్చిం దన్నారు. దీనివల్ల ఎక్కువ పనిగం టలు చేయవలసిన అవసరం వచ్చింది, తీవ్ర ఒత్తిడి ఎదుర్కోవడం జరుగుతుంది. అందుకనే ఎనిమిది గంటల పని విధా నం అమలు చేయాలి, ఈ కార్యక్ర మంలో నగర నాయకులు ఇబ్రహీం, వేణు, శివకృష్ణ, భాగ్యమ్మ, అక్బర్, నారాయణ, రామాంజి నేయులు, నాగరాజు, వెంకటేష్, మురళి, రాంబాబు, ప్రసాద్, నాగేంద్రబాబు, బాబు, భాష తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పారదర్శకంగా ఈవిఎంల 2వ ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 1 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బుధవారం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో ఈవిఎంల 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల, అనంతపురం అసెంబ్లీ నియో జక వర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబం ధించి ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్‌నాథ్ ఝు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పారదర్శకంగా ఈవిఎంల 2వ ర్యాం డమైజేషన్‌ను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజ కీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందనేది తెలుస్తుందన్నారు. కలెక్టరే ట్‌లో సాధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో అసెంబ్లీ స్థాయి ర్యాం డమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఈవి ఎంలు, వివిప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈవిఎస్ 2.0 సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల 2వ ర్యాం డమైజేషన్‌ను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణ కుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూ పాల్‌రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తహశీల్దార్ శివరామిరెడ్డి, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించండి

- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎన్నికల పరిశీలకులు

పుట్టపర్తి, మే 01, ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చి తంగా పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొ న్నారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలోని అసెంబ్లీ, నియోజకవర్గ స్థాయిలలో ఈవిఎంల 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో కలసి రాప్తాడు, కదిరి, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు దీపక్‌రామచంద్ర తివారి, పోలీస్ అబ్జర్వర్ ఇమ్మాలెన్సా, హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధిచిన ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధిలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సార్వత్రి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేం దుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకిరంచాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమావళిని అనుసరించి చేపట్టే కార్యక్రమాలను ముందస్తుగా రాజకీయా పార్టీలకు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1571 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1909 బ్యాలెట్, 1909 కంట్రోల్ యనిట్‌లతో పాటు వివిపాట్‌లను ఆయా నియోజకవర్గాల కేంద్రాలకు పం పడం జరిగిందన్నారు. వీట ిలో 156- మడకశిర ఎస్‌సి నియోజ కవర్గంకు 241 పోలి ంగ్ కేంద్రాలకు 291 బ్యాలెట్, 291 కంట్రోల్ యూనిట్‌లు, 348 వివిపాట్‌లు, 157- హి ందూపురం నియోజకవ ర్గంకు 253 పోలింగ్ కేంద్రాలకు 308 చొప్పున బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌లు, 361 వివి పాట్‌లు, 158- పెనుకొండ నియోజకవర్గంకు 265 పోలింగ్ కేంద్రాలకు గాను, 323చొప్పున బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌లు, 376 వివిపా ట్‌లు, 159 పుట్టపర్తి నియోజ కవర్గంలో 241 పోలింగ్ కేంద్రా లకుగాను 292 చొప్పున బ్యాలె ట్, కాంట్రోల్ యూనిట్‌లు, 342 వివిపా ట్‌లు, 160 -ధర్మవరం నియోజ కవర్గంలో 290 పోలిర్గ్ కేంద్రాలకుగాను 353 చొప్పున బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌లు, 407 వివి పాట్‌లు, 161 కదిరి నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలకు గాను 342 చొప్పున బ్యా లెట్, కంట్రోల్ యూనిట్‌లు 396 వివిపాట్‌లను పంపడం జరిగిందన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాస్వామ్య పద్ధతిలోనే టిడిపికి ప్రజలే బుద్ధి చెబుతారు

- అట్టహాసంగా ఎమ్మెల్యే అనంత ప్రచారం

అనంతపురం సిటీ, మే 1 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే టిడిపి నేతలు వైసీపీ నేతలపై హత్యా యత్నాలకు పాల్పడుతున్నారని, ప్రజా క్షేత్రంలో ఓటుతోనే ప్రజలు టిడిపికి బుద్ధి చెబుతారని అర్బన్ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 23వ డివిజన్‌లో వైసీపీ నేత సుబ్బారెడ్డి ఆధ్వర్య ంలో అశేష జన వాహిని మధ్య అర్బన్ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇ ంటింటికీ వెళ్లి వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదేళ్ల పాలనలో అనంతపు రం అర్బన్ నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. నగరంలో ఎక్కడ చూసినా వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధికనిపి స్తోందన్నారు. ఎ న్నికలప్రచారంలో ఎక్కడికి వ ఎళ్లినా ప్రజల నుంచి అడుగ డుగునా ఆదరణ కనిపిస్తోం దన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో టిడిపి అభ్యర్థి తన అనుచరుల చేత వైసీపీ నేతలపై ప్రత్యక్ష దాడులకు పాల్పడుతున్నారన్నారు. రూరల్ పంచాయితీలకు చెందిన నగేష్‌ను టీడీపీ నేతలు హత్య చేసేందుకు కళ్లల్లో కారం జల్లి దాడికి పాల్పడటం అప్రజాస్వామికం అన్నారు. టిడిపి అభ్యర్థి దగ్గు పాటి ప్రసాద్‌పై గతంలో హ త్య కేసుల్లో నిందితుడిగా ఉన్నారన్నారు. అనంతపురం లో గతంలో ఎన్నడూ ఇలా ంటి ఘటనలు చోటు చేసుకోలే దని, నగరంలో ప్రశాంతతకు భంగం కలిగించేలా టిడిపి నేత లు ప్రయత్నిస్తే నగర ప్రజ లు ఉపేక్షించ బోరన్నారు. టిడిపి అభ్యర్థి వెంట

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

నేర చరిత్రలు అత్యధికంగా ఉ న్నారన్నారు. అనంతపురంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు జిల్లా కల ెక్టర్, ఎస్‌పిలతోపాటు రాష్ట్ర ఎన్నిక కమిషనర్‌కు విన్నవించనున్నట్లు తెలి పారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైకాపా వారిని గెలిపించేందుకు సహక రించాల నికోరారు. కార్యక్రమంలోపెద్ద ఎత్తున వైసీపీ నేతలు పాల్గొన్నారు.

కార్మికులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

- అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం అర్బన్, మే 1 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటుందని కార్మికుల పక్షపాతి తెలుగుదేశంపార్టీ అని, నేను కూడా మీలో ఒక కార్మికుడినని దగు ్గపాటి వెంకట ప్రసాద్ వెల్లడించారు. బుధవారం అనంతపురం నియోజకవర్గం టి.యన్‌టియుసి అధ్యక్షులు పూల బాషా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశ ంపార్టీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాతూరు కరెంట్ ఆఫీస్ దగ్గర వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మేడే సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రపంచ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి సరిపూ టి రమణ, తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సాలార్ బాషా, నారాయణస్వామి యా దవ్, హెచ్ఎం రఫీ, నూర్ మ హ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూ షణం, మార్కెట్ దిల్లు యస్ బి.కె. నారాయణస్వామి, సరిపూటి శ్రీకాంత్, గోవిందు, కా

మేడే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

యగూరల వెంకటేష్, తాహిర్ సాదిక్, జనసేన సాధిక్, పావురాల శేఖర్, చెరుకు తోట పవన్, డాక్టర్ పీఎం లక్ష్మి ప్రసా ద్, ఆటో యూని యన్ అధ్యక్షులు అబ్బాస్, సుభా న్, జీలాన్, నూరు, రాయల్ లోకేష్, కుళ్లా యప్ప, సురేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికరి డాక్టర్ వినోద్‌కుమార్

పోలింగ్ కేంద్రం వద్ద కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 1 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు-2024 కోసం ఏర్పాటు చేస్తున్న పోలి ంగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు అన్ని కనీస సౌకర్యాలు కల్పిం చాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశిం చారు. అనంతపురం నగరంలోని పాతూరులో వున్న నెంబర్-1 ప్రభుత్వ పాఠ శాలలో ఏర్పాటు చేసిన 236, 237, 237 ఏ పోలింగ్ కేంద్రాలను బుధ వారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు వేసేందుకు ఆహ్లాదకరమైన వాతా వరణం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పిం చాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహశీల్దార్ శివర